# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, జనవరి 20, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## వాళ్లతో మాకేం పని



**హైదరాబాద్, జనవరి 19, (వాయిస్ టుడే):** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తీసుకోవాల్సిన అవసరం కాంగ్రెస్ కు లేదని ఎక్సైజ్ పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు కొంగ జపం చేస్తున్నారని అన్నారు. ఎంపీ సీట్లు అయినా రాకపోతాయా అని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బావ బామ్మర్దులు తిక్క వాగుడు.. సొల్లు వాగుడు మానుకోవాలని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లో తీసుకోవాల్సిన అవసరం మాకు లేదని స్పష్టం చేశారు. దోపిడి.. కబ్జా దారులు అనే కదా వాళ్ళను ఓడించింది అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కు రెండు, మూడు సీట్లు వస్తాయేమో అంతే అంటూ జూపల్లి తెలిపారు.లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడా పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పకడ్బందీ వ్యూహంతో వలసలకు తెరలేపుతోంది. ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా పలువురు - మిగతా 2వ పేజీలో

# బీజేపీలో టిక్కెట్ల కోసం లొల్లి




**హైదరాబాద్, జనవరి 19, (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర బీజేపీలో అప్పుడే ఎంపీ టికెట్ల కోసం నేతల మధ్య లొల్లి మొదలైంది. కరీంనగర్, మహబూబ్ న?నగర్, మల్కాజ్?గిరి, జహీరాబాద్ , చేవ్లె నియోజకవర్గాల్లో నేతల మధ్య పోటీ నెలకొన్నది. కరీంనగర్?లో సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్‌కు తిరిగి టికెట్ ఇవ్వద్దంటూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి గతంలో సన్నిహితుడనే ముద్రపడ్డ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి, ఆ నియోజకవర్గానికి చెందిన మరో సీనియర్ నేత సుగుణాకర్ రావుతో పాటు స్థానిక నేతలు కొందరు ఇటీవల ప్రత్యేకంగా సమావేశమయ్యారు.**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి సంజయ్ ఓడిపోయినందున తిరిగి పార్లమెంట్ టికెట్ ఆయనకు ఇవ్వొద్దనేది అక్కడి అసమ్మతి నేతల డిమాండ్. ఇక్కడి నుంచి పోటీకి ఇటీవల ఎన్నికల్లో ఓడిపోయిన రాష్ట్ర బీజేపీలోని ఓ కీలక నేత ప్రయత్నాలు ప్రారంభించారు. మల్కాజిగిరి టికెట్ కోసం నేతల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. పార్టీ మధ్య ప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధర్ రావు, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, బీసీ నేత తూళ్ల వీరేందర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాశ్.. ఇలా ఎవరికి వారే నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈసారి ఇక్కడి నుంచి పోటీ చేసేది నేనే.. అంటూ ఎవరికి వారు ప్రచారం చేసుకోవడంతో క్యాడర్లో అయోమయం నెలకొంది. తాజాగా రాష్ట్ర బీజేపీ మరో కీలక నేత ఈటల రాజేందర్ కూడా కూడా నేను సైతం..అంటూ బహిరంగంగానే ప్రకటించడంతో మల్కాజిగిరి టికెట్ పోరు కమల దళంలో ఆసక్తికరంగా మారింది. ఎవరికి టిక్కెట్ ఇచ్చినా మిగతా వారు అసంతృప్తికి గురవుతారు.మహబూబ్ నగర్ సీటుపై కూడా తెలంగాణ పార్టీలోగా చర్చ సాగుతోంది. ఇక్కడి నుంచి పోటీకి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి నువ్వా నేనా అన్నట్లుగా ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. 2019లో ఎన్నికలకు ముందు బీజేపీలో చేరిన ఆమె ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. కమలం పార్టీ గుర్తు కింది స్థాయి వరకు వెళ్లకపోవడంతోనే తాను ఓటమి పాలయ్యాయని అరుణ చెబుతున్నారు. అయితే ఇప్పుడు మళ్లీ ఎంపీగా పోటీ చేసేందుకు రెడీ అవుతున్నారు డీకే అరుణ. ఇదిలాఉండగా.. గతంలో బీజేపీ, నుంచి జితేందర్ రెడ్డి ఎంపీగా పనిచేశారు. ఈసారి జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో తనకే ఎంపీ టికెట్ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి బీసీలకు అవకాశం ఇవ్వాలని కల్వకుర్తి ఆచారి పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. కల్వకుర్తి నుంచి ఆచారి బీజేపీ ఎమ్మెల్యేగా ఆరుసార్లు పోటీచేశారు. అయితే ఈసారి ఎంపీ టికెట్ ఇవ్వాలని ఆయన బీజేపీ పెద్దలను కోరుతున్నట్లు తెలుస్తోంది. అయితే మహబూబ్‌నగర్ నుంచి ఎవరికి బీజేపీ ఎంపీ టికెట్‌దక్కుతుం దనేది స్థానికంగా ఆసక్తి నెలకొంది. తెలంగాణలోని చేవెళ్ల పార్లమెంట్ టికెట్ కోసం నేతల లాబీయింగ్ అనే అంశం చర్చనీయాంశమవుతోంది. ఎవరెవర్ని లాబియింగ్స్ చేసినా కూడా చేవేళ్ల నుంచి బీజేపీ టికెట్ తనకే దక్కుతుందని కొండా విశ్వేశ్వర రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అయితే 2014లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన కొండ విశ్వేశ్వర రెడ్డి ఎంపీగా గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు కొండా విశ్వేశ్వర రెడ్డి. ఇక 2019లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చేతిలో ఓటమిపాలయ్యారు. అనంతరం కాంగ్రెస్ పార్టీని కూడా వీడి చివరికి 2020లో బీజేపీలోకి చేరిపోయారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చెవెళ్ల పార్లమెంట్ పరిధిలో పట్టుబట్టి మరి తన వర్గీయులకు కొండా టికెట్లు ఇప్పించుకున్నారు. మరోవైపు దేవేందర్ గౌడ్ కుమారుడు విరేందర్ గౌడ్ కూడా చేవెళ్ల టికెట్ ఆశిస్తున్నారు. 2014లో టీడీపీ-బీజేపీ చేవెళ్ల అభ్యర్థిగా పోటీ చేసిన విరేందర్ గౌడ్ మూడో స్థానంలో నిలిచారు. మల్కాజిగిరి లేదా చేవెళ్లే సీట్లలో ఒకటి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి బీజేపీలో ఈసారి పోటీ పెరిగింది. ఒకప్పుడు బీజేపీలో ఎమ్మెల్యే, ఎంపీ క్యాండిడేట్ల కోసం వెతకాల్సిన పరిస్థితి ఉంటే.. ఇప్పుడు క్యాండిడేట్లు పెరిగి టికెట్ ?కోసం పోటీ పడుతున్నారు. ఆదిలాబాద్ చరిత్రలోనే 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మొదటిసారి - మిగతా 2వ పేజీలో




## పాలమూరు బరిలో ఎంపీలపై విస్తృత చర్చ

**మహబూబ్ నగర్ జనవరి 19, (వాయిస్ టుడే):** పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాష్ట్రంలోని పార్టీలన్నీ పోటీకి సిద్ధమవుతున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రెండు స్థానాలకు ప్రధాన పార్టీల నేతలు బరిలో నిలిచేందుకు రెఢి అయ్యారు. ఇప్పటికే టికెట్ కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్‌లకే మళ్లీ సీటు ఇస్తుందా? లేక అభ్యర్థులను మార్చుతారా అన్న సస్పెన్స్ కొనసాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల ఓటమితో -2లో



## శాపంగా మారిన పార్థేనియం

**వరంగల్, జనవరి 19, (వాయిస్ టుడే):** రైతుల పాలిట పార్థేనియం కలుపు మొక్క శాపంగా మారింది. పంట దిగుబడికి గండి కొట్టడంతో పాటు మనుషులను శ్వాసకోశ సంబంధిత రోగాల భారీన పడేలా చేస్తుంది పార్థేనియం మొక్క. ఈ మొక్క పంట పొలాల్లో విచ్చలవిడిగా పెరిగి రైతుల పంటలను నాశనం చేస్తుంది. ఇదిగో ఇక్కడ చూడ్డానికి తెల్లపూలతో అందంగా, వయ్యారంగా ఉన్న ఈ మొక్క పేరే పార్థేనియం మొక్క. దీనిని రైతులు ముక్కుపుల్ల వనం, వయ్యారిభామ మొక్కగా పిలుస్తారు. ముక్కుపుల్లవనంగా రైతుల భాషలో ఎక్కువగా ప్రాచుర్యంలో ఉంది. ఎందుకంటే దీని పువ్వులు ముక్కుపుల్ల ఆకారంలో ఉండడంతో ముక్కుపులవనంగా రైతులు -2లో



## కేంద్రంలో పెడితే అడుక్కోవడమే

**హైదరాబాద్, జనవరి 19, (వాయిస్ టుడే):** కేంద్రం చేతిలో ఉమ్మడి ప్రాజెక్టులు పెడితే.. తెలంగాణ అడుక్కోవాల్సి వస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావ్ అన్నారు. ఉమ్మడి ప్రాజెక్ట్ లు అప్పజెప్పడనికి తెలంగాణ సర్కార్ ఒప్పుకుందని అంటున్నారని మండిపడ్డారు. ఒక వేళ అదే నిజం అయితే తెలంగాణ కు అన్యాయం జరుగుతుందన్నారు. అప్పట్లో KRMBకి ఉమ్మడి ప్రాజెక్టులు అప్పజెప్పడానికి BRS సర్కార్ ఒప్పు కోలేదని తెలిపారు. ఉమ్మడి ప్రాజెక్ట్ ల అప్పగింతపై కేంద్రం, ఎపి సర్కార్ నుంచి ఒత్తిడి వచ్చేదని అన్నారు. అయిన ఉమ్మడి ప్రాజెక్టులు ఏకపక్షంగా అప్పజెప్ప డానికి తాము ఒప్పుకోమని కేసీఆర్ సర్కార్ తేల్చి చెప్పిందన్నారు. ఉమ్మడి ప్రాజెక్టులు అప్పగించాలని అంట కొన్ని షరతు లు, డిమాండ్‌లను బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు KRMB ముందు పెట్టామని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఢిల్లీకి వెళ్లి తెలంగాణ సర్కార్ ఉమ్మడి ప్రాజెక్టులు అప్పజెప్పెందుకు రెడీ అయి నట్టు ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. KRMBకి ఉమ్మడి ప్రాజెక్టులు అప్పగిస్తే తెలంగాణకు అనేక రకాలుగా నష్టాలు వస్తాయని గుర్తు చేశారు.శ్రీశైలం ప్రాజెక్ట్ లో హైడల్ పవన్ జనరేషన్ పై తెలంగాణ హక్కును కోల్పోతామన్నారు. నిర్మాణంలో ఉన్న ఇరిగే షన్ ప్రాజెక్టులపై ప్రభావము పడుతుందని క్లారిటీ ఇచ్చారు. కేంద్రం చేతిలో ఉమ్మడి ప్రాజెక్టులు పెడితే తెలంగాణ అడుక్కోవల్సి వస్తుందని అన్నారు. వైయస్ జగన్ విజయం సాధించాడని మీడియాలో వస్తుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మేల్కొనాలి రాష్ట్ర హక్కులను కాపాడాలని సూచించారు. KRMBకీ ఉమ్మడి ప్రాజెక్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ సర్కార్ అప్పగించవద్దని అన్నారు. కేంద్రంలో బీజేపీ ఒత్తిడి తెస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ ఒప్పు కుంటుం దన్నారు. మేడీగడ్డ ప్రాజెక్ట్ నుంచి ఇప్పటికీ కూడా నీళ్లు లిఫ్ట్ చేయవచ్చు. రైతులకు సాగు నీరు ఇవ్వ వచ్చన్నారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లో నీరు ఉంది. విడుదల చేయాలని కోరుతున్నా మన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో ఇప్పుడు మోటార్‌లను ఆన్ అండ్ ఆఫ్ వాడుతున్నారు. అలా చేస్తే మోటార్లు దెబ్బ తింటాయి. నిపుణుల సలహా తీసుకొనినడపాలని కోరుతున్నామన్నారు.

## ఇక రంగంలోకి కేసీఆర్..

### పార్లమెంట్ ఎన్నికలే టార్గెట్



**హైదరాబాద్, జనవరి 19, (వాయిస్ టుడే):** తుంటి ఎముక సర్జరీతో కొద్ది రోజులుగా విశ్రాంతి తీసుకుంటోన్న మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వచ్చే నెల నుంచి పార్టీ కార్యకలాపాల్లో యాక్టివ్ గా పాల్గొంటారని తెలుస్తోంది. లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం, ఆత్మ స్థైర్యం నింపేలా జనంలోకి రావాలని ఆయన భావిస్తున్నారు. తన పుట్టినరోజైన ఫిబ్రవరి 17న మళ్లీ ప్రజల్లోకి రావాలని ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఆ రోజే హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ కు రానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ వర్గాలు, నేతలు, ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. గజ్వేల్‌లో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన కేసీఆర్.. వచ్చే నెల 20 తర్వాత నియోజకవర్గ పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. ఇకపై రెగ్యులర్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులోనే నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కేడర్ కు అందుబాటులో ఉండాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. తొలి పర్యటనలో నియోజకవర్గ ప్రజలకు.. తనను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలపడం సహా స్థానికంగా అభివృద్ధి పనులపైనా అధికారులతో చర్చించనున్నారని సమాచారం.ఇక తెలంగాణ భవన్ వేదికగానే పార్టీ కార్యకలాపాలు నిర్వహించాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఇక్కడే లోక్ సభ అభ్యర్థుల ఎంపిక, పార్టీ కార్యాలయంలోనే నాయకులు, కేడర్ తో వరుస భేటీలో నిర్వహించి భవిష్యత్ కార్యక్రమాలపై ప్రణాళికలు రచించనున్నట్లు సమాచారం. ఈ నెల 22న పార్టీ లోక్ సభ సన్నాహక సమావేశాలు ముగియనుండగా.. ఆ తర్వాత అసెంబ్లీ - 2వ పేజీలో



## ఫ్రీ కరెంట్ భారం 4,200 కోట్లు


**హైదరాబాద్, జనవరి 19, (వాయిస్ టుడే):** తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో ఒకటైన ఉచిత విద్యుత్ హామీ నెరవేర్చాలంటే ఏటా రాష్ట్ర ప్రభుత్వం రూ.4200కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని లెక్కించారు.అధికారంలోకి వస్తే ప్రతి నెలా 200 యూనిట్ల గృహావసర కరెంటు ఉచితంగా ఇస్తామన్న హామీ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. జనవరి ఒకటో తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణలో గృహావసర విద్యుత్తు కనె క్షన్లు కోటీ 31 లక్షల 48 వేలకు పైగా ఉన్నాయి. వీటిలో నెలకు 200 యూనిట్ల వరకు వాడే కనెక్షన్లు 1.05కోట్ల కనెక్షన్ల వరకు ఉన్నాయి. 200 యూనిట్ల లోపు కనెక్షన్ల నుంచి నెలనెలా కరెంటు బిల్లులపై డిస్కంలకు సుమారు రూ.350 కోట్లు బిల్లులుగా వినియోగ దారులు చెల్లిస్తున్నారు. ఇకపై -2లో

## ప్రభుత్వ పథకాలు అందరికి అందాలి



**కరీంనగర్, జనవరి 19, (వాయిస్ టుడే):** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సంక్షేమం గురించి తెలిసేలా.. ప్రభుత్వ ఫలాలు అందని వారికి లబ్ధ చేకూరేలా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర. ఈ కార్యక్రమాన్ని ప్రధాని మోదీ జారండ్‌లో జెండా ఊపి ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకూ దేశవ్యాప్తంగా వివిధ పథకాల లబ్ధిదారులతో ప్రధాని మోదీ వర్చువల్‌గా సంభాషిస్తున్నారు. వారితో మాట్లాడి.. సంక్షేమ పథకాల అమలు గురించి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమం గురువారం కరీంనగర్ లో నిర్వహించారు. అక్కడి జిల్లా రైతుతో ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో మాట్లాడారు. చొప్పదండి మండలం పెద్దకుర్మపల్లికి చెందిన రైతు మావురం మల్లికార్జునరెడ్డితో ప్రధాని 5 నిమిషాలు మాట్లాడారు. ఆయన యోగక్షేమాలతోపాటు కుటుంబ వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ముందుగా వారి పేరు వివరాలు అడిగారు మోదీ. తన పేరు మల్లికార్జునరెడ్డి అని తాను కార్పొరేట్ ఉద్యోగాన్ని వదిలేసి ఇష్టమైన సేంద్రియ సాగు విధానంలో సమీకృత వ్యవసాయం చేస్తున్నానని వెల్లడించారు.దీనిపై స్పందించిన మోదీ సమీకృత సేంద్రియ వ్యవసాయం ఎందుకు చేయాలనుకున్నారు అని ప్రశ్నించారు. దీనికి రైతు మల్లికార్జున బదులిస్తూ.. కల్తీ లేని ఉత్పత్తులతోపాటు నాణ్యమైన దిగుబడులు వస్తాయని సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపానన్నారు. కార్పోరేట్ ఉద్యోగాన్ని వదులుకొని, మంచిగా చదువుకొని వ్యవసాయాన్ని ఎంచుకునేందుకుగల కారణాలను అడిగి తెలుసుకున్నారు మోదీ. తమ తల్లిదండ్రులు చేస్తున్న - మిగతా 2వ పేజీలో

## బడ్జెట్ కసరత్తు షురూ




**హైదరాబాద్, జనవరి 19, (వాయిస్ టుడే):** తెలంగాణలో బడ్జెట్ బెల్ మోగింది. శాఖల వారీగా సమీక్షలు మొదల య్యాయి. ఆదాయం, వ్య యం, నిధుల సమీకరణ, కేటా యింపులపై ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. శాఖల వారీగా సమీక్షలు నిర్వహి స్తున్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. మార్పు నినాదంతో అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్.. పరిపాలనలో తన మార్క్ చాటుకుంటుంది. ఆరు గ్యారెంటీలు సహా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయాలను తీసుకుంటోంది.